**GOVERNMENT OF ANDHRA PRADESH**

**SCHOOL EDUCATION DEPARTMENT**

**From**

V.Chinaveerabhadrudu, I.A.S.,

Director of School Education,

"B" Block, Anjaneya Towers,

Andhra Pradesh,

Ibrahimpatnam, Amaravati

**To**

The President and General Secretary,

FAPTO, A.P., Amaravati

**Lr.Rc.No.13029/15/2020-EST 3,Dt:-12/11/2020.**

Sir,

| | |
|---|---|
| **Sub:-** | **SE – Estt.III** – Demands of certain Teacher Unions on Re-apportionment of Teachers and General Teacher transfers – Clarifications/replies-Issued – Reg. |
| **Ref:-** | Lr.No.96/FAPTO/2020, Dt.09.11.2020 of FAPTO. |

&&&&&

I wish to inform that, certain demands raised on Re-apportionment of Teachers and General Teacher transfers in the reference cited. In this connection, the following replies/clarifications are issued.

| క్ర.సం. | విజ్ఞప్తి | సమాదానము |
|---|---|---|
| 1 | రీ-అప్పోర్సనమెంట్ కు ఫిబ్రవరి 29 లేదా అక్టోబర్ 31 రోల్ లో ఏది ఎక్కువైతే దాన్ని తీసుకోడానికి అంగీకరించారు. దానిలో ఫిబ్రవరి 29 తొలగించి నవంబర్ 3 కె పరిమితం చేసారు.ఫిబ్రవరి 29 కూడా కొనసాగించాలి. | రీ-అప్పోర్సనమెంట్ ప్రతిపాదనలలో 29.02.2020 రోలు తీసుకొనుట జరిగినది.<br><br>అందుకు అనుగుణముగా ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. మరియు రాష్ట్ర ప్రభుత్వము కూడా మన ప్రతిపాదనలను ఆమోదపరిచి జి .ఓ.ఎమ్.ఎస్.నం.53 పాఠశాల విద్య తే.12.10.2020 ది లో ఉత్తర్వులు ఇచ్చియుంటిరి. |

| | | |
|---|---|---|
| | | తదుపరి సంఘములతో జరిగిన చర్చలలో 31.10.2020 వరకు గల విద్యార్ధుల రోలును తీసుకొనవలసినదిగా సంఘములు కోరియున్నారు.<br><br>సంఘములు31.10.2020 కోరినప్పటికి, 02.11.2020 వరకు, ఆ తదుపరి 03.11.2020 సమయము.11:59 ఘం వరకు గల రోలు పరిగణన లోనికి తీసుకొనుటకు ఉత్తర్వులు ఈ కార్యాలయం నుండి రాష్ట్రములో గల అందరు జిల్లా విద్యా శాఖాధికారులకు ఇచ్చుట జరిగినది.<br><br>ఇందు తెలియజేయునది ఏమనగా, ఇప్పటికే రీ-అప్పోర్సనమెంట్ కు సంబంధించి కసరత్తును అందరు జిల్లా విద్యా శాఖాధికారులు షెడ్యూల్ ప్రకారము పూర్తి చేసారు.<br><br>కావున పై కారణముల దృష్ట్యా తమ అభ్యర్ధనను పరిశీలించడం సాధ్యం కాదని తెలియపరచడమైనది. |
| 2 | బదిలీలకు SGT లకు సంబంధించి మ్యానువల్ కౌన్సిలింగ్ జరపమని కోరినప్పుడు వెబ్ కౌన్సిలింగ్ పై డెమో నవంబర్ 10 వ తేదీ లోపు చూపించి సత్ఫలితాలు రాసుకుంటే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇంతవరకు ఫ్యాప్టో ను ఆహ్వానించలేదు. | బదిలీలకు సంబంధించిన వెబ్ కౌన్సిలింగ్ డెమో తప్పనిసరిగా చూపించబడుతుంది. తేదీ, సమయం త్వరలో తెలియపరచనున్నాం, |

| | | |
|---|---|---|
| 3 | తప్పనిసరి బదిలీల్లో ప్రధానోపాధ్యాయులు కు పూర్తి 5 సంవత్సరాలు అంగీకరించారు.<br>ఇంతవరకు ఉత్తర్వులు రాలేదు. | ఈకార్యాలయము ప్రభుత్వమునకు పంపిన ప్రతిపాదనలలో కటాఫ్ తేదీ మేరకు 8 సంవత్సవరములు ఉపాద్యాయులకు 5 సంవత్సవరములు ప్రధానోపాద్యాయులకు నిర్ణయించి పంపుట జరిగినది.<br><br>తదుపరి రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయములో జరిగిన సంఘముల మీటింగులో అందరు సంఘ అధ్యక్ష కార్యదర్సులు బదిలీల్లో కటాఫ్ తే.01.10.2015 ది నాటికి 8 విద్యా సంవత్సవరములు ఉపాద్యాయులకు 5 విద్యా సంవత్సవరములు ప్రధానోపాద్యాయులకు తీసుకొనుటకు సంఘ నాయకులు కోరుట జరిగినది.<br><br>సంఘ నాయకులు కోరిన విదముగా ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుట జరిగినది మరియు రాష్ట్ర ప్రభుత్వము కూడా మన ప్రతిపాదనలను ఆమోదపరిచి జి.ఓ.ఎమ్.ఎస్.నం.54 పాటశాల విద్య తే.12.10.2020 ది లో ఉత్తర్వులు ఇచ్చియుంటిరి. సదరు ఉత్తర్వులలో తేదీలు ఇచ్చుట జరిగినది.<br><br>రాష్ట్ర ప్రభుత్వమువారు ఇచ్చిన ఉత్తర్వుల కారణముగా ప్రధానోపాధ్యాయుల విషయములో 1 నెలా 17 దినములు మాత్రమే వ్యత్యాసము కలదు.<br><br>తదుపరి కొందరు ప్రధానోపాధ్యాయులు బదిలీల్లో ప్రధానోపాధ్యాయులకు 5 విద్యా సంవత్సరాలు జి.ఓ ప్రకారము తీసుకొనమని కొరియున్నారు. |

| | | |
|---|---|---|
| | | విద్యా సంవత్సరమునకు బదులుగా సర్వీసు కటాఫ్ తేదీ పెట్టవలెనన్నచో జి.ఓ. లకు సవరణ చేయవలసియున్నది దీనివలన బదిలీలలో ప్రక్రియ మరింత జాప్యం జరిగే అవకాశమున్నందున ఇది సాధ్యపడదని తెలిజేయుచున్నాము. |
| 4 | క్యాడర్ వైస్ బదిలీల తరువాత పదోన్నతులకు అంగీకరించారు.<br>ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదు. | రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు అడహక్ పద్ధతిన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా కేటాయింపులు జరుపబడును. |
| 5 | క్యాటగిరి 1 ,2 లో ఖాళీలను సిఫార్సు బదిలీల కె కేటాయించారు. ఇప్పుడు కొన్ని ఖాళీలను బ్లాక్ చేయడం సరియినది కాదు. రిలీవర్ లేకపోతె బదిలీ జరిగిన మార్పు జరగదు. కావున అన్ని ఖాళీలను చూపాలి. | గతంలో బదిలీలు జరిగినప్పుడు అన్ని ఖాళీల్ని బదిలీలకు తెరిచిపెట్టడం వల్ల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కాటగిరి 3 మరియు కాటగిరి 4 పాఠశాలలనుండి మెరుగైన ప్రదేశాలను కోరుకుని బదిలీ మీద రావడం జరిగింది. అందువల్ల కాటగిరి 3 మరియు 4 పాఠశాలల్లో ఏళ్ళ తరబడి ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఉత్పన్నం అయింది. అవి దాదాపుగా గిరిజన ప్రాంతాలు లేదా వెనకబడిన ప్రాంతాలు కావడం వల్ల బీద వర్గాలకు చెందిన పిల్లలకు అన్యాయం జరిగినట్లుగా గమనించడమైనది. అందువల్ల్ ఈ సారి అన్ని పాఠశాలల్లోని ఖాళీలను తెరవకుండా కొన్నిటిని బ్లాక్ చేయడం జరిగింది. మరొక వైపు డి ఎస్ సి లో ఎంపికైన ఎస్.జి.టి లను నియమించేటప్పుడు వారందరినీ తప్పనిసరిగా కాటగిరీ 3 మరియు 4 పాఠశాలల్లోనే నియమించడం జరిగింది. బీద ప్రాంతాలకు చెందిన విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న సామాజిక, నైతిక బాధ్యత వల్ల ఇటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది.<br><br>ఇక మీ విజ్ఞాపనలో క్యాటగిరి 1 ,2 లో ఖాళీలు సిఫార్సులకోసం బ్లాక్ చేసారనే ఒక నిరాధారమైన ఆరోపణ చేయడం జరిగింది. ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఇచ్చే విజ్ఞాపనలు బాధ్యతాయుతమైన భాషలో, బాధ్యతాయుతమైన తీరులో చేపట్టవలసి ఉంటుంది. అదీ |

| | | |
|---|---|---|
| | | కాక, విద్యార్థులను నైతికంగా ఉన్నత ప్రవర్తనవైపు నడిపించవలసిన ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు ఇటువంటి బాధ్యతారహితమైన భాషలో బాధ్యతా రహితంగా ఆరోపణలు చేయడం శోచనీయం.<br><br>వారు ఇటువంటి భాషను పరిహరించుకోవల్సినదిగా సూచించడమైనది. |
| 6 | సర్వీస్ పాయింట్స్ 1 చొప్పున ఇవ్వాలి. కుదరని పక్షంలో పదవీ విరమణకు ౩ ఏళ్ల లోపు ఉన్నవారిని తప్పనిసరి బదిలీల్లో మినహాయించాలి. | 2017 సంవత్సరములో సర్వీసు పాయింట్సు 3 గా ఇచ్చియున్నాము.<br><br>తదుపరి సర్వీసు పాయింట్సును 6 గా పరిగణించుటకు ప్రభుత్వమునకు ప్రతిపాదనలను పంపియున్నాము.<br><br>తదుపరి రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయములో జరిగిన మరియు పాటశాల విద్యాశాఖ కార్యాలయములో జరిగిన సంఘ సమావేశములో సర్వీసు పాయింట్సును 15 గా పరిగణించుటకు మరలా ప్రభుత్వమునకు ప్రతిపాదనలను పంపియున్నాము.<br><br>రాష్ట్ర ప్రభుత్వము కూడా మన ప్రతిపాదనలను ఆమోదపరిచి జి.ఓ.ఎమ్.ఎస్.నం.54 పాఠశాల విద్య తే .12.10.2020 లో ఉత్తర్వులు ఇచ్చియుంటిరి. సర్వీసు పాయింట్లు ఇంకనూ పెంచినచో క్యాటగిరి 3,4 లలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు నష్టపోదురు.<br><br>ఇందు తెలియజేయునది ఏమనగా, సర్వీసు పాయింట్సు మరలా మార్పుచేయదలచిన సదరు ప్రతిపాదనలను ప్రభుత్వమునకు |

| | | |
|---|---|---|
| | | పంపవలెను పంపినచో ప్రభుత్వము వారు ఉత్తర్వులు ఇచ్చుటకు తగు సమయము పట్టును. ఇప్పటికే బదిలీలకు సంబంధించిన షెడ్యూలును విడుదల చేయడము జరిగినది.<br><br>పదవీ విరమణకు ౩ ఏళ్ల లోపు సర్వీసునకు సంబంధించిన ఎటువంటి ప్రస్తావనను ఏ ఒక్క యూనియన్ గత సమావేశములలో కోరియుండలేదు.<br><br>కావునా పై కారణముల దృష్ట్యా మీ అభ్యర్ధన ఆచరణ సాధ్యం కాదని తెలియజేయడమైనది. |

In view of the above, I request the FAPTO to extend their cooperation in conducting reapportionment and teachers transfers, 2020 smoothly as per the guidelines issued by the Government vide G.O.Ms.No.53 & 54 dated 12-10-2020.

Yours faithfully,

**VADREVU CHINAVEERABHADRUDU**
**DIRECTOR, SCHOOL EDUCATION**

Copy submitted to Principal Secretary to Government, School Education Department, Velagapudi, Amaravathi.

Copy to Additional PS to Hon'ble Minister for Education, Velagapudi, Amaravathi.

Signed by
Chinaveerabhadrudu
Vadrevu Ias
Date: 12-11-2020 17:52:49
Reason: Approved